ప్రజాశక్తి

గురువారం 4 జనవరి 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

అంగన్‌వాడీల పోరాటం ఉధృతం



కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

- విశాఖలో 1000 మంది అరెస్టు
- అనకాపల్లిలో నెహ్రూ చౌక్ దిగ్బంధనం

వార్తలు 8లో



అనకాపల్లి నెహ్రూ చౌక్‌ను దిగ్బంధించిన అంగన్‌వాడీలు



యుటిఎఫ్ 12 గంటల ధర్నా

వార్తలు 5లో

రూ.293 కోట్ల నకిలీ ఇన్‌వాయిస్‌ల నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మోసపూరిత లావాదేవీల ద్వారా వివిధ స్థాయిలలో పలు రాష్ట్రాల్లో అనేక ఫంక్షనల్ కంపెనీలకు సుమారు రూ.293 కోట్లు నకిలీ ఇన్‌వాయిస్‌ల సృష్టించిన మాస్టర్ మైండ్‌ను అరెస్ట్ చేశామని జిఎస్‌టి ఇంటిలిజెన్స్ అడిషనల్ డైరెక్టర్ ఎన్నేటి భాస్కరరావు తెలిపారు. అతడు నకిలీ ఐటిసిని బదిలీ చేయడం ద్వారా రూ.30 కోట్లు (సుమారుగా) ప్రభుత్వానికి నష్టం కలిగించాడని పేర్కొన్నారు. 30 ఏళ్ల వయస్సు గల ఇతడిని వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎసిటి ఇంటెలిజెన్స్ విశాఖపట్నం జోనల్ యూనిట్ అధికారులు అరెస్ట్ చేశారని తెలిపారు. సదరు వ్యక్తి మరో ముగ్గురు సహచరులతో కలిపి ప్రధానంగా కడప, కర్నూలు, బెంగళూరు హైదరాబాద్‌లలో 19 నకిలీ ఎంటిటిలను సృష్టించాడని, వాటి ద్వారా పన్నుల చెల్లింపును ఎగవేసేందుకు ఆ సంస్థలకు వీలు కల్పిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టాన్ని చేకూర్చాడని వివరించారు. ఈ బిల్ ట్రేడింగ్ సూత్రధారిని సిజిఎస్‌టి చట్టం 2017 సెక్షన్ 69 కింద అరెస్టు చేసి, ఆర్థిక నేరాల కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి, విశాఖపట్నం ముందు హాజరుపరచగా న్యాయస్థానం 10 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ విధించిందని పేర్కొన్నారు.

రాజన్న ఆటోనగర్ స్థలంపై వైసిపి పెద్దల కన్ను

వార్త 2లో..

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

వార్త 4లో..

పాత పద్ధతిలో పనులకు అభిజిత్ కార్మికుల ఆందోళన

వార్త 2లో..

నేటి నుంచి కథా నాటిక పోటీలు

వార్త 3లో..

వైఎస్ఆర్ పెన్షన్ కానుకల పంపిణీ

విశాఖ జిల్లాలో 1,66,829 మందికి లబ్ధి



వైఎస్ఆర్ పెన్షన్ కానుక చెక్కును అందిస్తున్న ఎంపీ ఎంవివి, కలెక్టర్ మల్లికార్జున, కమిషనర్ తదితరులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కొత్త ఏడాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.3వేల వైఎస్ఆర్ పింఛన్ కానుకను విశాఖ జిల్లా స్థాయిలో సిరిపురంలోని ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎంపీ ఎంవివి.సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులకు దశల వారీగా నెలకు రూ.3వేలకు పింఛన్ పెంచుతానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. జిల్లాలో 1,66,829 మంది పింఛనుదారులకు నెలకు రూ.50 కోట్లకు పైగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో పింఛను కోసం మండుటెండలో పడిగాపులు పడుతూ, కమీషన్లు చెల్లించాల్సి ఉండేదని, ప్రస్తుతం ఎటువంటి వివక్షకూ తావులేకుండా, ఒకటో తేదీనే వాలంటీరు ద్వారా నేరుగా లబ్ధిదారుని ఇంటికే పింఛను అందుతుందన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న మంచి కార్యక్రమాలను గుర్తించి, అండగా నిలవాలని కోరారు. అనంతరం

మిగతా 2లో..

మరిన్ని వార్తలు 7లో...



మల్కాపురంలో సావిత్రి బాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

వార్తలు 6లో....

మొదటి పేజీ తరువాయి..

వైఎస్ఆర్ పెన్షన్ కానుకల పంపిణీ

వైఎస్ఆర్ పింఛను కానుక పోస్టర్‌ను కలెక్టర్, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. కోనా శ్రీనివాసరావుకు వికలాంగ పింఛనును, అంపవిల్లి శారదకు వితంతు పింఛన్‌ను అందజేశారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ గతంలో రూ.2వేలు ఉండే పింఛనును దశల వారీగా రూ.3వేలకు పెరిగిందని తెలిపారు. రానున్న రెండు రోజుల్లోగా శత శాతం లబ్ధిదారులకు పింఛను అందజేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్‌పర్సన్ జె.సుభద్ర, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చిన్నతల్లి, కెకె.రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం అర్బన్ జిల్లా జనసేన అధ్యక్షునిగా వంశీకృష్ణ

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : జనసేన విశాఖపట్నం అర్బన్ జిల్లా అధ్యకునిగా ఎమ్మెల్సీ చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ నియామక పత్రాన్ని అందచేశారు. పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని వంశీకృష్ణకు నిర్దేశించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ జయకేతనం ఎగురవేసిలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపి, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.

'వేడుకలలో 'బాదం' జోడించాలి'

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పండుగలు, సీజన్ వేడుకల్లో పోషకాహారంగా బాదం పప్పులను భాగం చేయాలని న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి పిలుపునిచ్చారు. విశాఖలోని హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం భారతదేశంలో సుమారు 101 మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారని, మరో 136 మిలియన్ల మంది ప్రజలు ప్రీ-డయాబెటిస్ దశలో ఉన్నారని అంచనా వేసినట్లు చెప్పారు. బాదంలో శరీరానికి ముఖ్యమైన విటమిన్ ఇ, మెగ్నీషియం, రైబోఫ్లావిన్, జింక్, ప్రోటీన్ వంటి 15 పోషకాలు లభిస్తాయని తెలిపారు. పోషకమైన బాదం గింజలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుందని, గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని వివరించారు.

గుర్తించబడని వస్తువులకు 6న వేలం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విశాఖపట్నం ఎపిఎస్ ఆర్‌టిసి పార్సిల్ ఆఫీస్ నందు క్లెయిమ్ చేయని/ గుర్తించబడని పార్సిళ్లకు (వస్తువులను) ఈ నెల 6వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు విశాఖపట్నం జిల్లా ప్రజా రవాణా అధికారి తెలిపారు. 6వ తేదీ ఉదయం 11 గంటలకు ద్వారకా బస్ స్టేషన్ నందు ఉన్న పార్సెల్ ఆఫీసులో నిర్వహించే వేలం పాటకు ఆసక్తి గల వారు హాజరుకావాలని కోరారు.

సంకల్పంతోనే కలలు సాకారం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : సంకల్పం బలంతోనే కలలు సాకారమవుతాయని స్టీల్‌ప్లాంట్ జనరల్ మేనేజర్, జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ జోన్ మెంటార్ కెవి.రావు పేర్కొన్నారు. బుధవారం ద్వారకానగర్ వి.హోటల్‌లో జరిగిన జే కాం విశాఖపట్నం 2.0 టేబుల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యక్తిగతంగా, వ్యవస్థాగతంగా అభివృద్ధి సాధించడానికి జే కాం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యంగ్ బిజినెస్ లీడర్లకు వ్యాపారంలో నైపుణ్యాలను వివరిస్తూ బిజినెస్ పాఠాలు చెప్పారు. నూతనంగా ఎన్నికైన జే కాం 2.0 టేబుల్ కార్యవర్గ సభ్యులుచే ప్రమాణ స్వీకారం చేయించారు.

నూతన కార్యవర్గం

చైర్మన్‌గా పి. అశోక్‌కుమార్, వైస్ చైర్మన్‌గా దాసరి శివ గుప్తా, సెక్రటరీగా కెఎమ్‌కె.రమేష్, ట్రెజరర్‌గా వంకాయల శ్రీరంగా, డైరెక్టర్లుగా నవ్య సిరికి, కె.రుషి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాన్ని కోచ్ ఎస్. రాజశేఖర్ పర్యవేక్షించారు. పూర్వపు చైర్మన్ బి.చైతన్య రాజీవ్ కుమార్ నూతన చైర్మన్ పి.అశోక్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.

టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ పార్లమెంట్ టిడిపి లీగల్ సెల్ ప్రెసిడెంట్ కెవి.స్వామి బుధవారం కన్నుమూశారు. ఆయన మరణం పట్ల టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ సంతాపం తెలిపారు. అంకితభావంతో పార్టీకి ఎన్నో సేవలందించిన స్వామి మరణ వార్త దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రాజన్న ఆటోనగర్ స్థలంపై వైసిపి పెద్దల కన్ను

సిఐటియు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆనందపురం మండలం కనమాం గ్రామంలోని రాజన్న ఆటోనగర్ స్థలాన్ని అధికార పార్టీ పెద్దలు, ఎమ్మెల్యే, జిల్లా మంత్రి, కలెక్టర్ కాజేయాలని చేస్తున్న కుట్రలను ఆపేసి ఆటో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సిఐటియు సీనియర్ నాయకుడు వై.రాజు డిమాండ్ చేశారు. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాట్లాడుతూ 10 వేల కుటుంబాలకు అన్నం పెడుతున్న ఆటోమొబైల్ పార్ట్స్, స్క్రాప్ షాపులను నగర శివారుకు తరలించాలని పాలకులు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. షాపుల యాజమానులకు జివిఎంసి అధికార్లు నోటీసులు పంపి ఫైన్ వేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఆటోనగర్ కోసం కనమాం గ్రామంలో 157.77 ఎకరాలు కేటాయించినా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజన్న ఆటోనగర్ పేరిట నిర్మాణ పనులు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు అప్పగించిందని, దానికి నిధులు కేటాయించామని అధికారులు చెప్పడం తప్ప ఆచరణలో పనులు జరగలేదని తెలిపారు. హఠాత్తుగా షాపులు తొలగిస్తే తామంతా వీధిన పడతామని కార్మికులు కలెక్టర్‌కు పలుమార్లు విన్నవించినా ఫలితం దక్క లేదన్నారు. కలెక్టర్, వైసిపి నాయకులు, ఎమ్మెల్యే కుమ్మక్కై స్థలాన్ని కాజేయడానికి కుట్ర చేస్తున్నారని అనుమానంగా ఉదన్నారు. స్థలాన్ని కాజేయాలని చూస్తే కార్మికులు చూస్తూ ఊరుకోరన్నారు. కార్మికుల ఆగ్రహానికి గురి కాకుండా ఆటోనగర నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, జాయింట్ సెక్రటరీ కె.గణేష్, సమీర్, ఎ.కయ్యూమ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాజు

ప్రజాశక్తి కేలండర్, డైరీ ఆవిష్కరణ



ప్రజాశక్తి కేలండర్, డైరీని ఆవిష్కరిస్తున్న పోర్టు చైర్మన్ అంగముత్తు

ప్రజాశక్తి - విశాఖపట్నం : ప్రజాశక్తి దినపత్రిక 2024 నూతన సంవత్సర కేలండర్, డైరీని విశాఖ పోర్టు అథారిటీ (విపిఎ) చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు బుధవారం నగరంలోని పోర్టు హార్బర్ గెస్ట్‌హౌస్‌లో ఆవిష్కరించారు. చైర్మన్‌తో పాటు పోర్టు ట్రస్ట్ సెక్రటరీ వేణుగోపాల్, ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్ తదితర అధికారులున్నారు. ప్రజాశక్తి బ్యూరోచీఫ్ ఎన్.మధుసూదనరావు, ప్రజాశక్తి ప్రతినిధులు జి.సంతోష్‌కుమార్, భాగ్యరాజ్ పాల్గొన్నారు.

బైజూస్‌తో ఒప్పందం దుర్మార్గం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దివాలా తీసిన బైజూస్‌తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని నిరసిస్తూ బుధవారం ద్వారకానగర్‌లోని బైజూస్ కార్యాలయంపై ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలు దాడి చేశారు. లోపలికి ప్రవేశించి కార్యాలయంలోని పలు పరికరాలను, అద్దాలను ధ్వంసం చేశారు. బైజూస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వై.రాంబాబు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థులకు నష్టం కలిగిస్తూ, తల్లిదండ్రుల నుంచి రూ.లక్షల్లో వసూలు చేస్తోందన్నారు. ఇప్పటికే బైజూస్ మీద మనీ లాండరింగ్ కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. అటువంటి సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం దుర్మార్గం అన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రాంబాబు, జిల్లా అధ్యక్షుడు కె.అచ్యుతరావు, ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు వై.సాయిబాబు, జి.ఎల్లయ్యలను అరెస్ట్ చేసి పద్మనాభం స్టేషన్‌కు తరలించారు.

డాక్టర్ ఇంద్రాణికి అమెరికా డాక్టరేట్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : శ్రీ సాయి విగ్నేష్ మెడికల్ పాలీ క్లినిక్, ఎమరాల్డ్ మెడికల్ టూరిజం, శ్రీసాయి విగ్నే డయాగ్నోసెంటర్ చైర్ పర్సన్ గుండుగొలను ఇంద్రానికి సౌత్ వెంస్టన్ అమెరికన్ యూనివర్సిటీ ఇటీవల డాక్టర్ ఆఫ్ సోషల్ వర్క్ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. బుధవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తాను గోపాలపట్నంలో శ్రీ సాయివిఘ్నేష్ మెడికల్ పోలి క్లీనిక్ స్థాపించి 10 మంది వైద్యులతో ఆరేళ్లుగా నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా మెడికల్ సేవలు అందిస్తున్నానన్నారు. మెడికల్ టెస్టులు, ఎక్స్ రేలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. తన సేవలను అమెరికన్ యూని వర్సిటి గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను పాండిచ్చేరిలో హైకోర్టు జడ్జిల సమక్షంలో అమెరికన్ యూనివర్సిటీ ప్రతినిధులు అందజేశారని చెప్పారు. మీడియా సమావేశంలో క్లినిక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : బంగ్లాదేశ్ డిప్యూటీ హై కమిషనర్ షెల్లీ సాలిహిన్ బుధవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధ బాంధవ్యాలను అభివృద్ధి చేయడంపై చర్చించారు. ఆంధ్ర యూనివర్సిటీలో చాలామంది బంగ్లాదేశ్ విద్యార్థులు చదువుతున్నారని, ఏప్రిల్ 14వ తేదీన బంగ్లాదేశ్ నూతన సంవత్సర వేడుకలను వారు ఇక్కడ జరుపుకోవడానికి అనుమతి ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య వ్యాపార అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఎంతోమంది బంగ్లాదేశ్ ప్రజలు విశాఖలో వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, జివిఎంసి పరంగా వారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా అనుమతులు కల్పిస్తున్నామని ఆయనకు వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ అభివృద్ధిలోకి వచ్చిన తర్వాత ఇరుదేశాల మధ్య మరింత వ్యాపారభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


మేయర్‌తో చర్చిస్తున్న బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్

15వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సమ్మెలో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి సర్వ శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 15వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు పి.పుండరీకాక్ష, కార్యదర్శి ఎల్. చైతన్య మాట్లాడుతూ, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్‌చేశారు. కలెక్టరేట్‌లో ఆర్‌డిఒకు వినతిపత్రం సమర్పించారు.

అనకాపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద దీక్షా శిబిరానికి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో, కలెక్టర్‌కి వినతి పత్రాలు అందజేశారు. ముందుగా పెద్ద ఎత్తున ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ జగన్ మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చెయ్యాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు యుటిఎఫ్ నాయకులు కె శ్రీనివాస్, నాగరాజు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్షులు తట్ట కృష్ణ, నాయకులు అచ్యుత కృష్ణ, వెంకటరావు, రామచంద్రరావు, నాగేశ్వరరావు, ఖాదర్, సూరేష్, సతీష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



భీమిలిలో వినతి పత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

నర్సీపట్నం టౌన్: సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు బిఎస్పీ పార్టీ నాయకులు బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ అభ్యర్థి బొట్ట నాగరాజు మాట్లాడుతూ, 15 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

భీమునిపట్నం : తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం భీమిలిలో భారీర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకుని స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం నుంచి మెయిన్‌రోడ్డు, గంటస్తంభం, ప్రభుత్వాసుపత్రి మీదుగా ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జెఎసి అధ్యక్షులు జివి శివదయాళ్, గౌరీశంకర్, కొండమ్మ, సిఆర్‌పిలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, అకౌంటెంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, భవిత కేంద్రం, కస్తూర్బా ఉద్యోగులు పాల్గొన్నారు

6న సామాజిక సాధికార బస్‌యాత్ర

ప్రజాశక్తి- సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గంలో ఈనెల 6న శుక్రవారం నిర్వహించనున్న వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు కోరారు. బుధవారం అక్కయ్యపాలెం షాదీఖానా కల్యాణ మండపంలో సన్నహక సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. సాధికారయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్లు కంపా హనోక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజని, ఈశ్వరరావు, కంటిపాము కామేశ్వరి, సేనాపతి అప్పారావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి-శ్రీనివాస్, ఉప్పర్తి వావిలాపల్లి ప్రసాద్, రేయ్యి వెంకటరమణ, బర్కత్ ఆలీ, కెవిఎన్ శశికళ, వైసిపి వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ, నీలి రవి, రత్నాకర్, మండల అధ్యక్షులు జివి.రమణి, కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, కాశీ విశ్వనాథం పాల్గొన్నారు.

సిజిఎం వర్క్స్ అజయ్‌కుమార్‌కు అభినందన

ప్రజాశక్తి-ఉక్కునగరం: స్టీల్ ప్లాంట్ నూతన సిజిఎం (వర్క్స్) అజయ్ కుమార్ సొబతిని, అలాగే నూతనంగా నియమితులైన జిఎం వర్క్స్ పిఎస్‌రావులను ఈడి వర్క్స్ కార్యాలయంలో స్టీల్ ఐఎన్‌టియుసి అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కారు రమణ, ఎస్ఎ.నాయుడు, బిఎన్ రాజు, మిండి దేవుడు, పివి రమణమూర్తి, బిఎంకె.నాయక్, డి మోహన్, గోపాయిశెట్టి వెంకటరావు, ఆర్.కోటేశ్వరరావు, సుదర్శన్, జెర్రిపోతుల మోహన్‌కుమార్, ఎస్ నరసింహా రావు, కొమ్ము ప్రసాద్, ఎస్‌వి. రమణ, విఎం.నాయుడు, హరినాథ్, దుర్గ ప్రసాద్, ఎల్లాజీ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- పద్మనాభం : మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో పెంచిన పింఛన్లును ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ సుంకర గిరిబాబు. భీమిలి ఎఎంసి చైర్మన్ సూర్యనారాయణ, ఎంపిపి రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు కె. లక్ష్మణరావు, వైస్ ఎంపిపిలు రాజేశ్వరి పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 40వ వార్డులో 507మంది లబ్ధిదారులకు పెంచిన పింఛను మొత్తాలను స్థానిక కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు బుధవారం పంపిణీ చేశారు. సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ రాజబాబు, సత్తిబాబు, నవ్య, వరపల మహేష్, వార్డు యూత్ అధ్యక్షులు గుండపు అశోక్, పెంట్ల బాలకృష్ణ, బాల ప్రసాద్, రవిశేఖర్, బైరాగి నాయుడు పాల్గొన్నారు.

సీతమ్మధార: జివిఎంసి 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకుఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, స్థానిక కార్పొరేటర్ కె.అనిల్ కుమార్‌రాజుతో కలిసి పెన్షన్లు అందజేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, కోడూరి సత్యనారాయణ, బొగ లింగేశ్వరరావు, ఎం.సునీల్ పాల్గొన్నారు.

నేటి నుంచి కథా నాటిక పోటీలు

అజో విభో కందాళం, రైటర్స్ అకాడమీ ఆధ్వర్యాన నాలుగు రోజుల పాటు నిర్వహణ

ప్రజాశక్తి-సీతమ్మధార : అజో విభో కందాళం, రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యాన ఈనెల 4, 5, 6, 7 తేదీల్లో మద్దిలపాలెం కథా నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ వివి.రమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాభారతిలో విశిష్ట పురస్కారాలు, సాహితీ సాంస్కృతిక సదస్సులు ఉంటాయన్నారు. బుధవారం పౌర గ్రంథాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10.30 వరకు రోజుకు మూడు నాటికలను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ముందుగా ఎంట్రీపాస్‌లను పొంది, ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగానే ప్రదర్శనలను తిలకించవచ్చని సూచించారు. ప్రదర్శనల మధ్యలో ప్రేక్షకులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.. నాలుగు రోజులు పాటు నాటక ప్రదర్శనలను తిలకించి ప్రోత్సహించాలని రమణమూర్తి కోరారు.

అజో విభో కందాళం సంస్థ వ్యవస్థాపకులు అప్పాజోస్యుల సత్యనారాయణ మాట్లాడుతూ 1994లో తమ సంస్థ ఆవిర్భవించిన నాటి నుంచి 31ఏళ్లుగా ఏటా వార్షికోత్సవాలను నిర్వహిస్తూ ఇలా నాటక పోటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో విశాఖలో ఇది రెండో వార్షికోత్సవమన్నారు. నాటిక పోటీలకు 29 ఎంట్రీలు రాగా వాటిని స్క్రూటిని చేసి, తొమ్మిదింటిని ప్రదర్శనకు ఎంపిక చేశామన్నారు.

ఈ సందర్భంగా మల్లిపురం జగదీష్‌కు 'సరిలేరు నీకెవ్వరు' పురస్కారం, రేవూరి అనంత పద్మనాభరావుకు విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన పురస్కారం, ఎల్లపు ముకుంద రామారావులకు ప్రతిభా మూర్తి పురస్కారాల కింద నగదు ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. అలాగే ముగ్గురు కళాకారులకు రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారాలను అందిస్తామన్నారు. దర్శకులు చలసాని కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రదర్శనల వేదికకు 'శ్రీరావూజీ రంగస్థలం కళావేదిక'గా పేరు పెట్టామన్నారు.

డాక్టర్ కందాళం వెంకట రామాను చార్యులు మాట్లాడుతూ నాటక ప్రదర్శనలు, సాహిత్య కార్యక్రమాలకు పెద్దసంఖ్యలో ప్రేక్షకులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కువైట్ స్వామి, మీసాల నాయుడు, మేడా మస్తాన్‌రెడ్డి, వర్రే నాంచారయ్య, కెఎం నాయుడు, కోరుకొండ

పలుచోట్ల ఆరోగ్య సురక్ష శిబిరాలు


మునగపాకలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. బుధవారం 5వ1వార్డు మాధవధార అంబేద్కర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, 42వ వార్డు రైల్వే న్యూకాలనీ యుపిహెచ్‌సిలోనూ, 26వ వార్డు జగ్గరావు బ్రిడ్జి దరి యుపి హెచ్‌సిలోనూ రెండో విడత ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఆరోగ్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు రేయ్యి వెంకటరమణ, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, 26వ వార్డు ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, ఎపిడి పద్మావతి, పార్టీ నేతలు అంబటి శైలేష్, ,రత్నం, వరలక్ష్మి, గాలి ప్రసాద్, సకలాబత్తుల ప్రసాద్, నాగమణి, బోడేటి కిరణ్, పాండవ శ్రీను, శేషు, అమ్మాజీ పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 40వ వార్డులో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆరోగ్య సురక్షలో అందించే ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ నాయుడు, ఎపిడి చిరంజీవి, హనోక్, రాజాబాబు, సిఐ శివ, యుపిహెచ్‌సి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

భీమునిపట్నం: స్థానిక తోటవీధి వార్డు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎ మ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించగా, వైద్యులు, సిబ్బంది పాల్గొని రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

నర్సీపట్నం టౌన్:: పెదబొడ్డేపల్లి 2, 8 సచివాలయం పరిధిలోని బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. అనంతరం అనంతరం రోగులకు మందుల కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్, వైద్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆరిలోవ : ఉన్నత చదువులకు వెళ్ళాలా, ఉద్యోగం చేసి కుటుంబానికి చేదోడుగా నిలవాలా అనే సందిగ్ధంలో ఎటూ తెల్చుకోలేక మనస్థాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన . ఆరిలోవ సుందరయ్య కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తల్లిదండ్రులతో కలిసి సుందరయ్యకాలనీలో నివాసముంటున్న తమ్మినేని ప్రవీణ్ కుమార్(19) ఇటీవల పాలిటెక్నిక్ పూర్తి చేసాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉద్యోగం చేయాలనుకుంటే, తల్లిదండ్రుల మాత్రం ఉన్నత చదువు చదవాలని చెప్పడంతో ప్రవీణ్ ఎటూ తేల్చుకోలేక సతమతమయ్యాడు.

మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్ళి బుధవారం ఉదయం తిరిగొచ్చిన కొడుకును ఎక్కడికి వెళ్లావని తల్లి నిలదీసి మందలించడంతో మనస్థాపానికి గురయ్యారు. బుధవారం ఉదయం ప్రవీణ్ తల్లి కృష్ణవేణి ఆరిలోవలో తాను పనిచేస్తున్న స్కూలుకు వెళ్లగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన తల్లి, ఫ్యాన్‌కు వేలాడుతూ కొన ఊపిరితో ఉన్న కొడుకును స్థానిక సాయంతో విమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృత్యువాత పడ్డాడు.మృతుడు తండ్రి ఆదినారాయణ కూలి. తల్లి కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి కెజిహెచ్‌కు తరలించారు.

ఆటో బోల్తా పడి డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని గండిగుండం సమీపంలో ఫుట్‌పాత్‌పైకి ఆటో దూసుకెళ్లి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ దుర్మరణం పాలయ్యాడు. ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు అందించిన సమాచారం మేరకు గండిగుండం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ గండ్రెడ్డి నర్సింగరావు(38) తన ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుని ఆనందపురం నుండి పెందుర్తి వైపు వెళ్తుండగా, మామిడిలోవ సమీపంలో డివైడర్‌ను తప్పించబోయి, ఆటో అదుపుతప్పి బోల్తా పడింది ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతుడు నర్సింగరావుకు భార్య జ్యోతి, కుమార్తె ఉన్నారు. ఆనందపురం పోలీసులు కేసు నమోదుచేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు


వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ భాస్కరరావు

ప్రజాశక్తి- సీతమ్మధార: ప్రతిఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్వారకా ట్రాఫిక్ ఎస్ఐ భాస్కరరావు సూచించారు బుధవారం ద్వారకా పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, లైసెన్స్, ఇతర వాహనపత్రాలు లేని వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించడంతోపాటు అపరాధ రుసుము విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులకు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రేపు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- మధురవాడ : మధురవాడ సబ్ స్టేషన్ పరిధిలోని 33/11కెవి మధురవాడ, కెవి.హిల్-1 ఫీడర్‌లో నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా ఈనెల 5న శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ డిఇఇ పి.శ్రీనివాసరావు తెలిపారు.మధురవాడ మెయిన్ రోడ్, భగవాన్ దాస్ కాలనీ, ఎంఎస్ఆర్ లేఅవుట్, సాయిప్రియ లేఅవుట్, చంద్రంపాలెం, భాస్కర్‌నగర్, సంపత్ నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియా, అయోధ్య నగర్, ఆర్‌టిసి కాలనీ, మానం ఆంజనేయులు కాలనీ, సాక్షి ప్రాంతాలకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా ఉండదని, గృహ, వాణిజ్య వినియోగదారులు గమనించాలని కోరారు.

పలు గ్రామాల్లో జెసి పర్యటన

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలోనిబోని, శిర్లపాలెం గ్రామాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాలలో భూముల రికార్డులను పరిశీలన చేశారు మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు పరిశీలన చేశారు. కార్యక్రమంలో భీమిలి ఆర్‌డిఓ భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ లోకవరపు రామారావు, సర్వేయర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శన


ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 60వ వార్డు ఇందిరా కాలనీలో గౌరీపరమేశ్వరుల ఆలయంలో బుధవారం గౌరీనూకాంబిక అమతవర్షిణి బృందం సభ్యుల కోలాటం ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. గౌరీ పరమేశ్వరుల ఆలయ గౌరవాధ్యక్షులు, వైసిపి నగర ప్రధాన కార్యదర్శి శరగడం పత్నిరావు కోలాటాన్ని తిలకించి, బృందం సభ్యులను అభినందించారు. కోలాటం సభ్యులంతా ఎంతో నిష్టతో, ఆధ్యాత్మిక భావనంతో కోలాటం నేర్చుకుని, ప్రదర్శనలివ్వడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో కోలాటం బృందంఅధ్యక్షురాలు పెంటకోట మంగలక్ష్మి, కాళ్ల హైమ, ఆళ్ల పద్మ, శరగడం మహేశ్వరి, ఎ.లక్ష్మి, భవానీ, శరగడం రోహిణి, రత్నం, శరగడం నాగలక్ష్మి పాల్గొన్నారు

న్యాయవాది కెవి.స్వామి హఠాన్మరణం


న్యాయవాది కెవి.స్వామి (ఫైల్)

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది కెవి.స్వామి 72వ వార్డు చైతన్యనగర్‌లోని తన నివాసంలో బుధవారం తెల్లవారు జామున హఠాన్మరణం పొందారు. స్థానిక ఆర్‌కె హాస్పిటల్‌లో ఉంచిన ఆయన పార్థివదేహాన్ని జివిఎంసిలో సిపిఐ ఫ్లోర్ లీడర్ ఎజె.స్టాలిన్, సౌత్ ఎసిపి త్రినాథ్, సీనియర్ న్యాయవాదులు కోదండరామయ్య, వెన్నెల ఈశ్వరరావు, ప్రభాకరరావు, చిరంజీవి, గాజువాక బార్ అసోసియేషన్ కార్యదర్శి బివిఎం కృష్ణ, సిపిఐ నేత జి.ఆనంద్, అప్పారి విష్ణుమూర్తి, గాజువాక కోర్టు న్యాయమూర్తులు, తదితరులు కెవి. పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

తమ్మినేనికి ఘన సన్మానం


తమ్మినేనిని గజమాలతో సత్కరిస్తున్న పప్పల రామ్మోహనరావు

ప్రజాశక్తి- మాధవధార : ఎపి శాసనసభాధిపతి తమ్మినేని సీతారామ్‌ను అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి పప్పల రామమోహనరావు ఆధ్వర్యంలో బుధవారం మాధవధార, మాధవస్వామి కళ్యాణ మండపంలో ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన తమ్మినేని సీతారాం, విద్యార్థి నాయకుని స్థాయి నుంచి కార్మిక నేతగా, రాష్ట్రస్థాయి క్రీడాకారుడిగా, ఉద్దండ రాజకీయనేతగా ఎదిగి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. సంక్షోభ సమయాలలో, ప్రజా ఉద్యమాలలో తమ్మినేని పాత్ర నేటితరానికి ఆదర్శనీయమన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ, ముఖ్యమంత్రి జగన్ ఆశయాలకు అనుగుణంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి తమ్మినేని విశేష సేవ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు సమక్షంలో తమ్మినేని సీతారామ్‌ను గజమాల, కిరీటంతో పప్పల రామ్మోహనరావు సత్కరించి, ప్రశంసాపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి, పలు బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొనసాగిన 'మున్సిపల్' సమ్మె

ప్రైవేటు కార్మికులతో పని చేయించాలన్న అధికారుల యత్నాలను అడ్డగింత



మధురవాడలో చెత్త వాహనాలను అడ్డుకుంటున్న కార్మికులు

మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె బుధవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరింది. పలు చోట్ల నిరసన తెలిపారు. ప్రయివేటు కార్మికులతో పనిచేయించాలన్న అధికారుల యత్నాలను అడ్డుకోవడంతో పలువురు కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కలెక్టరేట్ : జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన టౌన్ కొత్త రోడ్డు సమీపంలోని సూయజ్ ఫారం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు టి.నూకరాజు మాట్లాడుతూ, తమ డిమాండ్లను నెరవేర్చే వరకూ సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. దక్షిణ నియోజకవర్గంలోని వైసిపి కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, ఉరుకుటి నారాయణరావు, చెన్నా జానకిరామ్, బిపిన్ కుమార్ జైన్ శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రెండో రోజుకు మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్మికుల నిరసన

మున్సిపల్ వర్కర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్మికులు రెండవ రోజైన బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఆనంద్‌కుమార్, కార్యదర్శి డి.శేఖర్ పాల్గొన్నారు.

మధురవాడ : మున్సిపల్ కార్మికులతో ప్రభుత్వం చర్చలు విఫలం కావడంతో బుధవారం తొమ్మిదో రోజున సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా 7,8 వార్డులలో పోటీ కార్మికులను పెట్టి, జోనల్ కమిషనర్, ఆరోగ్యశాఖ అధికారులు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేయించే ప్రయత్నం చేయగా, సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకున్నారు. చెత్తకుప్పలపై కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు సాయంతో పనులు చేయించాలని చూసినా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి 32మంది కార్మికులను అరెస్టు చేసి, అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, అధికారులతో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీసులతో దౌర్జన్యంగా పనులు చేయించడం, హక్కుల కోసం పోరాడుతున్న మున్సిపల్ కార్మికులపై నిర్బంధం, దాష్టీకాండను సిఐటియు నేతలు ఖండించారు. సిఐటియు కార్యదర్శి పి రాజ్‌కుమార్ జోన్ ఉపాధ్యక్షులు డి.అప్పలరాజు, సిహెచ్ శేషుబాబు, కె.నాగరాజు, నక్క అప్పారావు, కె.శంకరరావు, బి నర్సమ్మ, ఆర్ రవి, రాంబాయి, రామలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

గాజువాక : మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రైవేటు కార్మికులతో చెత్త తొలగించే పనులు చేయించే ప్రయత్నం చేయగా, సమ్మె చేస్తున్న కార్మికులు అడ్డుకున్నారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ కార్యదర్శి గొలగాని అప్పారావు మాట్లాడుతూ, పోలీసుల సాయంతో సమ్మె విచ్ఛిన్నానికి అధికారుల ం చేసే ప్రయత్నాల దుర్మార్గమన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధర్నా చేశారు కార్యక్రమంలో రాము, నక్క నాగరాజు, గణేష్, మీనాక్షి, వెంకట్ రమ్య, కుమారి, కిరీటం కోరి అప్పలరాజు, వై చిన్నారావు పాల్గొన్నారు..



అనకాపల్లిలో సమ్మె శిబిరంలో నినాదాలు చేస్తున్న కార్మికులు

అనకాపల్లి : స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 9వ రోజు బుధవారం కొనసాగింది. సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు ఆర్.శంకరరావు, జి.సత్యనారాయణ, బొమ్మలు రాము, నిమ్మకాయల అజయ్ కుమార్, నూకరాజు, శివకుమార్, సంతోష్, గణేష్, శ్రీను, లక్ష్మణరావు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్ : స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం వద్ద మున్సిపల్ కార్మికులు సమ్మెను కొనసాగించారు. సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. నర్సీపట్నం ట్యాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. త్రిమూర్తులరెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మున్సిపల్ కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అడిగర్ల రాజు కుపరాల రాజు, దేముడు, కుమార్ పాల్గొన్నారు.

5నుంచి ఆంధ్రా, బెంగాల్ రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్

ప్రజాశక్తి -పిఎం పాలెం: పిఎం పాలెం ఎసిఎ, విడిసిఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఆంధ్ర, బెంగాల్ జట్ల మధ్య రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ ఈనెల 5న ఉదయం 9.30గంటల నుంచి ప్రారంభమౌతుందని ఎసిఎ సెక్రెటరీ ఎస్ఆర్ గోపినాథ్ రెడ్డి తెలిపారు. ఆంధ్ర జట్టుకు జి.హనుమవిహారి, బెంగాల్ జట్టుకు మనోజ్‌తివారీ కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే నగరానికి చేరుకున్న ఇరుజట్లు, బుధవారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు బెంగాల్ జట్టు ప్రాక్టీస్ చెయ్యగా, మధ్యాహ్నం 2 గంటలు నుండి సాయంత్రం 4వరకు ఆంధ్ర జట్టు ప్రాక్టీస్ చేసిందన్నారు. అలాగే గురువారంఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆంధ్ర జట్టు, ఉదయం 11:30 గంటల నుండి 1:30 వరకు బెంగాల్ జట్టు ప్రాక్టీస్ చేస్తాయని సెక్రెటరీ గోపినాథ్ రెడ్డి తెలిపారు.

భువనేశ్వరికి టిడిపి నేతల స్వాగతం


భువనేశ్వరికి సింహాద్రి అప్పన్న చిత్రపటం ఇస్తున్న రాజబాబు

ప్రజాశక్తి- భీమునిపట్నం : 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా ఉత్తరాంధ్రలో మూడు రోజుల పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి బుధవారం విశాఖ విమానాశ్రయంలో పలువురు టిడిపి నేతలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, నాయకులు పాశర్ల ప్రసాద్ తదితరులు భువనేశ్వరికి ఘనంగా స్వాగతించి, సింహాద్రి అప్పన్న చిత్రపటం బహూకరించారు.

నేటి నుంచి 'సాయి గణపతి'లో పాలిఫెస్ట్

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని గిడిజాల సాయి గణపతి పాలిటెక్నిక్ కాలేజీలో సాయిగణపతి పాలిఫెస్ట్- 2కె24ను ఈనెల 4 నుంచి 10వరకు నిర్వహించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.మహేశ్వరరావు తెలిపారు. బుధవారం కాలేజీలో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫెస్ట్‌లో జిల్లాలోని వివిధ పాలిటెక్నికల్ కాలేజీలకు చెందిన కంప్యూటర్స్, ఇసిఇ, ట్రిపుల్ ఇ, మెకానికల్, సివిల్ విభాగాల విద్యార్థులు సుమారు 8వేలమంది పాల్గొని, 180 ప్రాజెక్టులు ప్రదర్శిస్తారన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే ఫెస్ట్‌ను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎవరైనా సందర్శించవచ్చని కళాశాల కరస్పాండెంట్ ఎస్ వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ అమరేంద్ర కుమార్, హెచ్ఒడిలు సత్యవతి, రాజేంద్ర, స్వరూప, సోమేశ్, అరుణ, శ్రావణి పాల్గొన్నారు.

తెలుగుదేశంలో పలువురు చేరిక

ప్రజాశక్తి- గోపాలపట్నం : విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఎమ్మెల్యే గణబాబు సమక్షంలో 90వ వార్డు కొంతల మీన ఆధ్వర్యంలో గవరవీధి, బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన కొనసాల వేణు, జగదీష్, సాయి, నాగేంద్ర, సురేష్ , సంతోష్ మరికొంతమంది యువత టిడిపిలో చేరారు. వీరికి తెలుగుదేశం కండువాలను వేసిన ఎమ్మెల్యే గణబాబు, వారందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, అందరం సమిష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. టిడిపి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 90వ వార్డు అధ్యక్షులు ఎలమంచిలి ప్రసాద్, యువ నాయకుడు అరుణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు ఎగువపేట వేదిక వద్ద ఎనిమిదో తరగతి విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బుధవారం ట్యాబ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంఇఒలు ఎం.శివరాణి, జయప్రద, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. జివిఎంసి నిధులు రూ 19 లక్షలతో ఎగువపేట, వేదిక పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శంకుస్థాపన చేశారు. జెడ్‌సి బొడ్డేపల్లి రాము, ఎఇ సుమన్ పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి


భూలోకరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -గాజువాక: ఉక్కు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం ఉక్కు నిర్వాసిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పులి భూలోకరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, తిప్పల గురుమూర్తి రెడ్డి, వెంకట్రామయ్య, తిప్పల దేవన్‌రెడ్డి, సిఐటియు నాయకులు జె.అయోధ్యరాం, ఎస్. రామారావు, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, పల్లా శ్రీనివాసరావు, కాకి గోవిందరెడ్డి, గంధం శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, దల్లి గోవిందరెడ్డి , మొల్లి ముత్యాలు పాల్గొన్నారు..

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- వేపగుంట : ఎపిఇపిడిసిఎల్ మూడోజోన్ నరవ ఫీడర్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు, ఇతర నిర్వహణ పనుల దృష్ట్యా ఈనెల4న గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆ జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. నరవ, జెర్రిపోతులపాలెం, చింతగట్ల, ఇప్పిలివానిపాలెం నందవానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆర్థిక బకాయిలు, సకాలంలో జీతాలు చెల్లించాలని

యుటిఎఫ్ ఆధ్వర్యాన 12 గంటల ధర్నా



అనకాపల్లిలో ధర్నా నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యాన స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్‌లో బుధవారం 12 గంటల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వత్సవాయి శ్రీలక్ష్మి, గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉండగా రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తానని, మంచి పిఆర్‌సి, టైం టు టైం డిఎ ఇస్తానని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తానని చెప్పి, గెలిచాక ఒక్క హామీని నెరవేర్చలేదని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగులు దాచుకున్న వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బాకీ పడిందన్నారు. ఇందులో పిఆర్‌సి బకాయిలు రూ.7382కోట్లు, కొత్త డిఎ బకాయిలు రూ.4844కోట్లు, పిఎఫ్ పార్ట్ ఫైనల్, లోన్లు రూ.1000 కోట్లు, సరెండర్ లీవులు, ఇతర ఎరియర్లు రూ.4500 కోట్లు ఎపిజిఎల్ఐ లోన్లు ఫైనల్ పేమెంట్లు రూ.330కోట్లు, సిపిఎస్ కాంట్రిబ్యూషన్ ప్రభుత్వం చెల్లించాల్సినవి రూ.2500 కోట్లు వెరసి మొత్తం 18,096 కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించకపోతే విజయవాడలో జనవరి 9, 10 తేదీలలో 36 గంటల పాటు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కట్టా శ్రీను, గాయత్రి, జోగా రాజేష్, జి.ఎస్ ప్రకాష్, మామిడి అరుణ, డిఆర్‌కె శాస్త్రి, జికెఆర్ స్వామి, గిరి, ఎం.నానాజీ, సుభాషిని, కామరాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కలెక్టరేట్ : ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.18,096 కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. తమ సొమ్ముపై ఎవరి పెత్తనం అంగీకరించబోమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ, తమ డబ్బులు తమకు చెల్లించేందుకు ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వానికి ఈ ఎన్నికలలో రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అప్పారావు, జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, సహాధ్యక్షులు రొంగలి ఉమ, జిల్లా కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, ఉప్పాడ రాము, వంగ రామలక్ష్మి, రిజ్వాన్ టి.జగన్, రియాజ్ అహ్మద్, భీమిలి యుటిఎఫ్ అధ్యక్షులు మరగడ రామకృష్ణ, సంతోష్, జివిఎంసి నాయకులు జనార్దన్, సుబ్బలక్ష్మి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వంటా వార్పు నిర్వహించారు.



విశాఖలో వంటా వార్పు చేస్తున్న దృశ్యం

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాలులో సెక్టార్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ వీరికి మెజిస్టీరియల్ అధికారాలు ఉంటాయన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌లకు ప్రతినిధులుగా సెక్టార్ అధికారి సెక్టార్ పోలీస్ అధికారి వ్యవహరిస్తారని చెప్పారు. వల్నరబుల్ (దుర్బల) పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించవలసి ఉంటుందన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రశాంత, నిష్పక్షపాత ఓటింగ్ సరళి చేపట్టే విధంగా సెక్టార్ అధికారులు ప్రణాళికలతో ముందస్తు పరిస్థితిని కల్పించాలన్నారు. సెక్టార్ అధికారుల విధులు, నియమ నిబంధనలను గుర్తి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అనకాపల్లి ఆర్డీవో ఏ.చిన్నికృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ బి దయానిధి, నర్సీపట్నం అడిషనల్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జిల్లాలోని ఈఆర్‌ఓ లైన ఆర్డీవోలు, ఎస్‌డిసిలు, ఏఈఆర్వో లైన తాసిల్దార్లు, పోలీసు అధికారులు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తాం

అనకాపల్లి : జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిస్థితిని తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఇప్పటివరకు అందిన




మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

మార్పులు చేర్పులు తొలగింపులు దాదాపు పూర్తికావచ్చాయని చెప్పారు. ఇకనుండి జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను తనిఖీ చేయడం జరుగుతుందని, విద్యుత్తు, మరమ్మత్తులు, నీరు, వికలాంగులకు ర్యాంపు మొదలైనవి పరిశీలించి పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి. శ్రీనివాసరావు (టిడిపి), ఎస్‌వివి రామచంద్రరావు (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

కొణతాల దారెటు?

నాన్చుడు ధోరణి, స్వయంకృతాపరాధమే కొంప ముంచుతోందా?

ప్రజాశక్తి-అనకాపల్లి



ప్రజా సమస్యలపై ఉద్యమ నేతగా పేరున్న, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా, జిల్లాలో తిరుగులేని ఉంటూ మంత్రిగా పనిచేసిన కొణతాల రామకృష్ణ పరిస్థితి నేడు ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఆయన చేసిన స్వయంకృతాపరాధమే ఆయన రాజకీయ జీవితాన్నే అతలాకుతలం చేసి ఛిద్రం చేసిందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ విశాఖ ఎంపీగా 2014లో పోటీ చేసిన నేపథ్యంలో అప్పట్లో కొణతాల రామకృష్ణకు బాధ్యతలు అప్పగించారు. ఆ ఎన్నికల్లో విజయమ్మ ఓడిపోవడం... అందుకు కొణతాల నిర్లక్ష్యమే కారణమని భావించిన జగన్మోహన్ రెడ్డి ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే 2019 ఎన్నికల సమయంలో సస్పెండ్ సంగతిని పక్కనపెట్టి జగన్మోహన్ రెడ్డి తిరిగి కొణతాలను పార్టీలోకి ఆహ్వానించే సమయంలో తన సస్పెన్షన్ సంగతి తేల్చండంటూ మెలిక పెట్టడంతో నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి కొణతాలను పూర్తిగా పక్కన పెట్టారు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని చేజార్చుకుని తన అనుచరుల్లో పూర్తి నైరాశ్యాన్ని నింపారు. దీంతో ఆ తరువాత నాడు తెలుగుదేశం పార్టీలో చేరుతారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగినా అలా జరగలేదు. గత పది సంవత్సరాలుగా అడపా దడప ఉత్తరాంధ్ర చర్చ వేదిక పేరుతో ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపై ప్రకటనలు ఇవ్వడం, ప్రభుత్వాలను విమర్శించడం తప్ప ప్రత్యక్షంగా ప్రజలతో పెద్దగా రాజకీయ సంబంధాలు కొనసాగించిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో దిక్కుతోచని స్థితిలో ఆయన అనుచరులు తమకు అనుకూలమైన పార్టీల్లో చేరి ఏవో పదవుల్లో కొనసాగుతున్నారు. తిరిగి 2024 ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొణతాల ఏ పార్టీలో చేరుతారా? అని ఆసక్తిగా గమనిస్తున్న నేపథ్యంలో త్వరలోనే ప్రకటిస్తామంటూ పాత ఒరవడినే కొనసాగిస్తున్నారు. చంద్రబాబు నుంచి తనకు ఆహ్వానం వచ్చినట్టు, తనకు పార్లమెంటు స్థానంతో పాటు, జిల్లాలో ఐదు శాసనసభ టికెట్లు కేటాయించాల్సిందిగా కోరినట్టు, దానికి చంద్రబాబు ఓకే చెప్పినట్టు ఆయన సన్నిహిత వర్గాలు ప్రచారం చేశాయి. అయితే అనూహ్యంగా అనకాపల్లిలో కొణతాల ప్రత్యర్థి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆయన కుటుంబంతో సహా వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో కొణతాల టిడిపిలో చేరుతారా? లేదా? అనేది చూడాలి. ఒకవేళ కొణతాల టిడిపిలో చేరితే గతంలో అనకాపల్లిలో గట్టి ప్రత్యర్థ అభ్యర్థులుగా తలపడిన కొణతాల, దాడి ఒకే పార్టీలో కొనసాగగలరా? ఒక ఒరలో రెండు కత్తులు ఇమడగలవా? అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవేళ కొణతాల టిడిపిలో చేరకుండా వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైయస్ షర్మిల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపడితే తన మాత్రు పార్టీలో చేరి ఆమె వెంట నడిచే అవకాశం ఉందా? ఒక వేళ అదే జరిగితే ఆయన పాత అనుచరులు ఆయన వెంట వచ్చే అవకాశం ఏ మేరకు ఉంటుంది? కొణతాల రామకృష్ణ దారెటో అనేది జిల్లాలో ఆసక్తిని కలిగిస్తోంది.

గౌరీ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అనకాపల్లి : శ్రీగౌరీ సేవా సంఘం పాలకవర్గం సర్వసభ సమావేశం బుధవారం శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం ఆలయం మండపంలో జరిగింది. ఇందులో గౌరీ సేవా సంఘం, కొణతాల సుబ్రహ్మణ్యం ఎసికళ్యాణ మండపం, మళ్ల జగన్నాథ్ కల్యాణ మండపం కమిటీ పునర్నియామకం, పాలకవర్గ సభ్యులు ఎన్నిక జరిగింది. గౌరీ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా కర్రి సన్యాసినాయుడు. కార్యదర్శిగా బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారిగా శరగడం జగదీష్, వీరితోపాటు 22 మంది సభ్యులు ఎన్నికయ్యారు. కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ కళ్యాణ మండపం కన్వీనర్‌గా ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, అయ్యప్ప స్వామి దేవాలయం కన్వీనర్‌గా మళ్ల సూర్యప్రకాష్ రావు, మల్ల జగన్నాథ్ కల్యాణ మండపం నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా పెంటకోట సుబ్రహ్మణ్యం, కో కన్వీనర్‌గా బుద్ద రమణాజీలను ఎన్నికయ్యారు. వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ నూతన కమిటీ పేర్లను ప్రకటించారు.

అన్న సమారాధనకు బియ్యం వితరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని పెందుర్తి నియోజకవర్గం పరిధి పరవాడ మండలం లంకెల పాలెం నవదుర్గ శక్తిపీఠం ఆధ్వర్యంలో నిత్యం నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) తనయుడు ముత్యాల సతీష్ బాబు చేతుల మీదుగా పట్టణంలోని నర్సింగరావు పేటలోని ప్రధాన కార్యాలయం నందు మంగళవారం బియ్యం బస్తాలను విరాళంగా అంద జేశారు.

వైసిపి నుండి ముత్యాలు, సుజాత సస్పెన్షన్

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత, ఆమె భర్త ముత్యాలును వైసిపి నుండి సస్పెండ్ చేసినట్లు ఆ మండల అధ్యక్షులు కోన రామారావు తెలిపారు. విజయవాడలో బుధవారం జరిగిన పంచాయతీ రాజ్ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైనా, ఎపి ప్రభుత్వంపైనా, వైసిపిపైనా ప్రతిపక్ష నాయకుల ముందు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాలు ప్రకారం చింతకాయల సుజాత, ముత్యాలును పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

కాలినడక వంతెన, సీసీ డ్రైయిన్ల ప్రారంభం

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని కొత్తూరు పంచాయతీలో ఎంపీ నిధులు, జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన రెండు కాలి నడక వంతెనలను, సిసి డ్రైనేజీలను బుధవారం రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యూసి చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి, వైసిపి మండల కార్యదర్శి బీశెట్టి జగన్, మలసాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి- అనకాపల్లి : జీవీఎంసీ 84వ వార్డు 12 సచివాలయ పరిధిలో 192మందికి కొత్తగా మంజూరైన టిడ్కో గృహాల పట్టాలను 84వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఏడుపాకల నారాయణరావు, గాడి మాధురి నాయుడు, కొణతాల సత్యనారాయణ, సత్తిబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నిజం చేసిన జగన్

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిజం చేశారని జివిఎంసి 81వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీలా రాంబాబు అన్నారు. అనకాపల్లి మండలం కోడూరులో జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్లను బుధవారం లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది. కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలి

ప్రజాశక్తి- మునగపాక : ఉమ్మలాడ గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు తమ పార్టీలో చేరారని వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొల్లేటి ఆనంద్ హితవుపలికారు. ఉమలాడ గ్రామంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో జనసేన కార్యకర్త గుడివాడ బుజ్జి వైసీపీలో చేరితే స్థానిక వైసీపీ నాయకులు నిషిగ్గుగా ఉమ్మలాడ జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు వైసీపీలో చేరారని పత్రిక వారిని ఇవ్వడం దారుణమన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పల్లి నర్సింగరావు, సహాయ కార్యదర్శ మొల్లేటి పవన్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఈ నెల 2 నుంచి 31వ తేదీ వరకు వేస్తున్నట్లు ఆరిపాక పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.స్వర్ణలత తెలిపారు. అందులో భాగంగా బుధవారం గొట్టివాడలో 50 పశు వులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెవిఓ కెవి.రమణారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని గోకివాడ గ్రామంలో హెరిటేజ్ డెయిరీ పాడి రైతులకు ఉచిత పశు వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఇటీవల మరణించిన పాడి రైతు కందుకూరి సత్యనారాయణ కుటుంబానికి 50వేల రూపాయలు పరిహారం అందజేశారు. కార్యక్రమంలో డెయిరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్ రావు, పశు వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, సహాయకుడు రాము, ఎస్.అబద్ధం ఎన్. వెంకటి, ఎస్.సూరిబాబు, కే.నూక అప్పారావు ఆర్ కొండబాబు, డి. గోవిందా ఎస్.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి ఉషోదయ పాఠశాలలో ఎలమంచిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, రికార్డును క్షుణంగా పరిశీలించారు. అనంతరం దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మమేకమై తరగతి గదులను పరిశీలించారు. ఆయన మండల విద్యాశాఖ అధికారులు పడాల్దాస్, ఉషారాణి, ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ, పాఠశాల ప్రిన్సిపాల్ రాధా తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి మండల ఉపాధ్యక్షునిగా బాబూరావు

ప్రజాశక్తి-చోడవరం : వైసిపి మండల ఉపాధ్యక్షుడిగా చవితిన బాబురావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ బాబురావుకు నియామక పత్రాలు అందించారు. పార్టీ ప్రతిష్టకు కష్టపడి పని చేయాలని బాబురావుకి సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దొడ్డి వెంకటరావు, పతివాడ అప్పారావు, దన్నిన వెంకట్రావు, చందు రాంబాబు, ఓరుగంటి నెహ్రూ, బైన ఈశ్వరరావు, జ్యోతుల రమేష్, తలారి సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా గజ్జలు

ప్రజాశక్తి-కశింకోట : కాంగ్రెస్ పార్టీ కశింకోట మండల అధ్యక్షునిగా బయ్యవరం గ్రామానికి చెందిన శనివాడ గజ్జలును నియమిస్తూ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పలు సేవా కార్యక్రమాలు చేసే గజ్జలు నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. సేవలను గుర్తించి పార్టీ పదవి ఇవ్వడంపై పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు, జిల్లా అధ్యక్షులు బోడ్డు శ్రీనివాస్‌కు, రాకేష్ రెడ్డి, నాయకులు ఐఆర్ గంగాధర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఓటు వినియోగంపై నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఓటు హక్కు వినియోగంపై ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని నియోజవర్గ అధికారి ఈ.నాగలక్ష్మి అన్నారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో వినాయకుని ఆలయం వద్ద బుధవారం ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు70 సంవత్సరాల పైబడిన ఓటర్లకు ఓటు యొక్క విలువ ఆవశ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ జానకి, చౌడువాడ పంచాయతీ కార్యదర్శి నక్క రామనాయుడు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాళ్లపల్లి సత్య వేణు, ఆర్లి పంచాయితీ కార్యదర్శి సౌందర్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రూ.1882 కోట్లతో అభివృద్ధి

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : గత నాలుగున్నరేళ్ల కాలంలో చోడవరం నియోజకవర్గంలో 1882 కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టేమని చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. శనివారం మండలంలోని చిన్నప్పనపాలెం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు రోడ్లకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వైసిపి మండల అధ్యక్షులు జోగా కొండబాబు, వెల జనార్దన్‌రావు పాల్గొన్నారు.

ఎంపిపికి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్యి నాయిడుకు పలువురు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తహశీల్దారు సురేష్ నాయుడు, ఎంపిడిఒ రవికుమార్, హౌసింగ్ ఏఈ వి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా శారదా దేవి జయంతి

ప్రజాశక్తి-వడ్డాది : రామకృష్ణ పరమహంస సతీమణి శారదా దేవి 171వ జయంతిని బుధవారం ఉదయం మండలంలోని పొట్టిదొరపాలెం ప్రభుత్వ పాఠశాలలో అతిథిదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఆరిపాక కామేశ్వరరావు అధ్వర్యంలో ఘనంగాగా నిర్వహించారు. శారదాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పిల్లలకు పెద్దలకు పళ్ళు స్వీట్లు అందజేశారు. పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. వడ్డాది అక్షర పబ్లిక్ స్కూల్‌లో మహిళ ఉపాధ్యాయ దినోత్సం నిర్వహించారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రవికుమార్ తదితరులు

ప్రజాశక్తి- భీమునిపట్నం

భారత స్త్రీకి విద్యను పరిచయం చేసిన మహామాత సావిత్రిబాయి పూలే అనిస్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్ అన్నారు. బుధవారం సావిత్రిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.త్రినాథరావు,పి హరిణి, ఎం మహాలక్ష్మి, జె మాధవి పాల్గొన్నారు

కెవిపిఎస్ ఆధ్వర్యాన ఎఎంసి కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ కాలనీలో సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి, ఉత్తరాంధ్ర దళిత సంఘం నాయకులు భాగం గోపాలరావు, మామిడి శివ, పి నరసింగరావు, టి లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు

తగరపువలస : సింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేట ఎంపిపి పాఠశాలలో సావిత్రిబా పూలే చిత్రపటానికి హెచ్ఎం జి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్ రామస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, కె గంగాధర్, యు శ్రీనివాసరావు, టివికె. రాజు, వీడివి పూర్ణచంద్రరావు, వరకుమార్, శంకరరావు, ఎస్‌కె మొహిద్దిన్ పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : ఆంధ్రప్రదేశ్ బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెబ్బిలి రవికుమార్ ఆధ్వర్యాన విశాఖలోని సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సాయిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ మహిళా కార్యదర్శి వి.సత్యవేణి, నాయకులు ఎమ్‌డి.నజీమా బేగం, చెల్లుబోయిన నాగేశ్వరరావు, కొల్లి రమణ, శరగడం వెంకటలక్ష్మి, అనసూయదేవి, కనకమాలక్ష్మి, కె.ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న మహిళా హక్కులను రక్షించుకుందామనిఐద్వా గాజువాక డివిజన్ నాయకురాలు మద్దెల విజయకుమారి అన్నారు. 87వ వార్డు పాత వడ్లపూడి దళిత కాలనీలో మహిళా సంఘం నాయకురాలు గాలి రమణమ్మ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా నాయకురాలు పుష్పమ్మ మాట్లాడుతూ మహిళల సమస్యలపై ఐక్యమత్యంతో కృషి చేయాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న, గాలి నూకరాజు, గాలి సాధూరావు, అప్పారావు, లక్ష్మణ పాల్గొన్నారు.

ములగాడ : ఐద్వా మల్కాపురం జోన్ కమిటి ఆధ్వర్యంలో 58వ వార్డు గుల్లలపాలెం, 62వ వార్డు త్రినాథపురంలో సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పి. ఈశ్వరమ్మ, బి.రాజేశ్వరి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐద్వా మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్.విమల మాట్లాడుతూ, ఆధునిక భారత మొదటితరం స్త్రీవాది సావిత్రిబాయి పూలే దేశ సాంఘిక సంస్కరణోద్యమంలో మహోన్నతపాత్ర పోషించారన్నారు. సామాజిక రుగ్మతలు పారదోలేందుకు సావిత్రిబాయి పూలే కృషి నేటితరానికి ఆదర్శనీయమన్నారు.కార్యక్రమంలో ఐద్వా జోన్ అధ్యక్షురాలు బి.మమత, జోన్ నాయకులు అన్నపూర్ణ, వరలక్ష్మి, దేవి పుణ్యవతి, కోటేశ్వరి , నిర్మల, వరహాలమ్మ పాల్గొన్నారు.

ఆరిలోవ: వైసిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంట్రెడి రామన్న పాత్రుడు ఆధ్వర్యంలో జివిఎంసి పదో వార్డు రవీంద్రనగర్, హనుమంతువాక మండల పరిషత్ పాఠశాలల్లో నిర్వహించిన సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకల్లో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విశాఖ ఎంపి, వైసిపి తూర్పు సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, హెచ్ఎం బిహెచ్.రామకృష్ణ, ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ కనకరాజు, వైసిపి నాయకులు పతివాడ కనకరాజు, బోని శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఆనందపురం: సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఉత్తరాంధ్ర పొలిటికల్ జెఎసి కన్వీనర్ గొర్లె శ్రీనివాసనాయుడు, అద్యక్షులు కర్రి ధనుంజయనాయుడు, విశాఖపట్టణం గౌరవ అధ్యక్షులు కామన వెంకట సుబ్బారావు, అద్యక్షులు పల్లా రమణ కార్యదర్శి శివ ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు.

నర్సీపట్నంటౌన్:స్థానిక బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆధునిక భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. స్థానిక బిసి వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రటరీ ప్రసాద్, డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు జ్ఞానేష్, భూషణ్, ఉపేంద్ర, మను, వెంకటేష్, రాజేష్, కోటి తదితరులు పాల్గొన్నారు .

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి లైబ్రేరియన్ పి.దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పాయకరావుపేట:పట్టణంలోని బాలికల వసతి గృహంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకురాలు పూజ, రమ్య, జోష్ణ లల్లి, భవాని, గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఆమె సేవలను ప్రధానోపాధ్యాయులు కె.సత్యారావు వివరించారు. పూలె చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : తిమ్మరాజుపేట ప్రాథమిక పాఠశాలలో సావిత్రవబాయిపూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు మారిశెట్టి వెంకట అప్పారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సావిత్రిబాయి పూలే మాస్కులు ధరించి అలరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి శివబాపు నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ ఆడారి అనంతరావు పాల్గొన్నారు.

అభిజిత్ కార్మికుల ఆందోళన

పాత పద్ధతిలో పనులు కల్పించాలని

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అభిజిత్ పరిశ్రమలో పాతపద్ధతిలో పనులు కల్పించాలని కోరుతూ ఆ పరిశ్రమ గేట్ వద్ద బుధవారం కార్మికులు ఆందోళన చేపట్టారు. ఏ షిఫ్ట్‌కు వెళ్లిన కార్మికులు పరిశ్రమ గేటు ముందు నిరసన తెలిపారు. కార్మికుల ఆందోళనకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము మద్దతు పలికారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీ నుండి నెలకు 15 రోజులు మాత్రమే విధులకు రావాలని పరిశ్రమ యాజమాన్యం ప్రకటించడం చట్ట విరుద్ధమన్నారు. 15 రోజులు పనితో కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. అందువల్ల కార్మికులకు పాత పద్ధతిలో పనులు కల్పించాలని,



ధర్నా నిర్వహిస్తున్న అభిజిత్ కార్మికులు

కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి, అక్రమ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అభిజిత్ కార్మికులు శ్రీను, రాంబాబు, చక్రధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులతో 48 మేకలు మృత్యువాత

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామంలో వ్యాధులు కారణంగా 48 మేకలు మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ బుధవారం ఈ గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధిత రైతులు ఇసరపు అప్పారావు, యూరప్ రమణను నుండి వివరాలు తెలుసుకున్నారు. 55 మేకలు ఉండగా, నెలరోజుల్లో 48 మేకలు పిల్లులు పుట్టిన నేల రోజులు లోపు మృతి చెందినట్లు, 2 లక్షల రూపాయలుకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సందర్భంగా గంటా శ్రీరామ్ మాట్లాడుతూ వ్యాధిని నిర్ధారించి మిగతా వాటికి సోక కుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా అంటు వ్యాధులు ప్రబలి వేలాది జీవాలు మృతి చెందాయని, అయినా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఉన్నత ఆధికారులు పర్యవేక్షణ లోపంతో వెటర్నరీ అసిస్టెంట్లు సకాలంలో రాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. 50శాతం పశువైద్య అధికారులు ప్రభుత్వం కార్యక్రమాలు ఉంటే తప్ప ఆస్పత్రికి రావడం లేదని, దీంతో కింది స్థాయి సిబ్బంది చేతి వాటం ప్రదరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్, జిల్లా పశు వైద్య అధికారి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళామని, ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లా అప్పారావు, బందం రమణ, లెండి అప్పన్న పాల్గొన్నారు.

5 చలో విజయవాడను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కశింకోట : మిడ్డేమీల్స్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ఈ 5వ తేదీన నిర్వహిస్తున్న చలో విజయవాడను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం కశింకోటలో యూనియన్ మండల సమావేశం జరిగింది. బడిలో పిల్లలకు వండి పెట్టడానికి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసుకొని విజయవాడ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం.డి.ఎం. కార్మికుల యూనియన్ నాయకులు శ్రీదేవి, సూర్యలక్ష్మి, సత్యవతి, సాయిరాం, పార్వతి, గుర్రం లక్ష్మి, చిలకమ్మ, మణి పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన ప్రగడ

ప్రజాశక్తి-అచ్యుతాపురం : నిజం గెలవాలి యాత్రలో భాగంగా బుధవారం విశాఖ విచ్చేసిన టిడిపి అధినేత చంద్రబాబు భార్య నారా భువనేశ్వరిని టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.

వికలాంగ బాల బాలికలకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : లూయిస్ బ్రెయిల్ డే సందర్భంగా మండలంలోని దిబ్బిడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వికలాంగ బాల బాలికలకు వివిధ రకాల క్రీడాలను బుధవారం నిర్వహించారు. రన్నింగ్, మ్యూజికల్ చైర్‌ల క్రీడాలను ప్రధానోపాధ్యాయులు కె.సత్యారావు ప్రారంభించగా, ప్రత్యేక ఉపాధ్యాయులు అప్పలరాజు, పీడీ కిరణ్ క్రీడలు నిర్వహించారు.

వికలాంగుల ఆత్మీయ సమావేశం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : బుచ్చియపేట మండలం ఆర్.బీమవరంలో వికలాంగుల ఆత్మీయ సమావేశం గోడపత్రికను మండల దివ్యాంగుల సంఘము అధ్యక్షులు సింగంపల్లి అప్పారావు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బండి శీను, కోడూరు రాజు, మెరపురెడ్డి సత్తిబాబు, మట్టా రమణ, పతివాడ పేద అర్జున పాల్గొన్నారు.

హామీ మేరకు పింఛన్ల నగదు పెంపు


రోలుగుంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ


ప్రజాశక్తి-అనకాపల్లి: తాను ఇచ్చిన మాటను మాట అమలు పరచిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. మండలంలోని తుమ్మపాల బంగారు రాజు కల్యాణ మండపంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అధ్యక్షతన బుధవారం వైయస్సార్ పూర్తిస్థాయి పించన్ కానుక కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొనే మాట్లాడారు. తన పాదయాత్రలో అధికారంలోకి వచ్చాక దశలవారీగా 3 వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని ప్రకటించి, దాన్ని నిజం చేశారని చెప్పారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, ఎపి ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దిలీప్ కుమార్, వైసిపి నాయకులు మలసాల భరత్, పెద్దిశెట్టి గోవింద, మళ్ల బుల్లి బాబు, గాంధీ, గ్రామ సర్పంచ్ పెంటయ్య నాయుడు, డాక్టర్ విష్ణుమూర్తి, కలగా గున్నయ్య నాయుడు పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని వెన్నలపాలెం ఎన్టీపీసీ సింహాద్రి ఎసి కళ్యాణమండపంలో వైఎస్ఆర్ నూతన ఫించను కానుక, పెంపు వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫించను లబ్ధిదారులకు రూ.3వేలు పెన్షన్ మంజూరు పత్రాలు స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, వైసిపి నాయకులు చుక్క రాము నాయుడు, కోన రామారావు, వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీఓ హేమ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: పింఛనుదారుకుల నెలకు రూ.3000 చొప్పున పింఛను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్పు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ధర్మశ్రీ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గాల కంటే చోడవరం నియోజకవర్గం లో అత్యధిక పెన్షన్లు మంజూరు చేయించుకున్న ఘనత మనకే దక్కిందనన్నారు. చోడవరం నియోజకవర్గానికి 42 వేల పెన్షన్లు మంజూరు కాగా రావికమతం మండలానికి 12,472 పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు. మరో 100 పెన్షన్ల వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంపీపీ పైలరాజు, మండల పార్టీ అధ్యక్షులు మహ లక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు, జెడ్పిటిసి తలారి రమణమ్మ ఆదిమూర్తి, సర్పంచులు బంటు సన్యాసినాయుడు, దాసరి వరహాలు, రవికుమార్ పాల్గొన్నారు.

మాడుగుల: మాడుగుల కేంద్రంలో సుమారు 1900 మందికి మూడు వేల రూపాయల పెన్షన్ అందజేశామని ఎంపీపీ రామధర్మజ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీదేవి ఆడిటోరియంలో నిర్వహించిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, మండలంలోని కొత్తగా 94 పింఛన్లు మంజూరైనట్లు దీనిలో మాడుగుల కేంద్రానికి 24 కొత్త పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాసరావు, వైఎస్ఆర్ పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, పింఛనుదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోలుగుంట: సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3వేలు చేసి మాట నిలబెట్టుకున్నారని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాదయాత్రలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.


సర్పంచ్ దంపతులకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సిబ్బంది

నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి


ప్రజాశక్తి-కోటవురట్ల: అన్నవరం గ్రామంలో నిర్మిస్తున్న ప్రతి నిర్మాణాలకు పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కార్యదర్శి స్వామినాయుడు వెల్లడించారు. గ్రామ సర్పంచ్ అయ్యపురెడ్డి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. తొలుత సర్పంచ్ సుబ్బలక్ష్మి బాబ్జి దంపతులకు సచివాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన గ్రామసభలో గ్రామంలో జలజీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని, ప్రధాన రహదారి అధ్వానంగా ఉన్నా అధికారులు, నాయకులు పట్టించుకోలేదని పలువురు సభ దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది నిరంతరం సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఎర్రం నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి అధికారుల విచారణ

ప్రజాశక్తి- రావికమతం: మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ అద్దె అగ్రిమెంట్ ఉల్లంఘనపై బుధవారం నర్సీపట్నం ఏపీఎస్ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎస్ఎస్ నాయుడు విచారణ నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ప్రయాణికులు తాకిడి లేదన్న సాకుతో 10 సంవత్సరాల క్రితం ఈ కాంప్లెక్స్‌ను అద్దెకు ఇచ్చారు. అద్దెకు తీసుకున్న వ్యక్తి కాంట్రాక్టుకు విరుద్ధంగా కాంప్లెక్స్‌ను వినియోగిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు విచారణకు వచ్చామని అసిస్టెంట్ డిపో మేనేజర్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న షాపుల వివరాలు వాటి యజమానులు పేర్లు నమోదు చేసుకున్నామన్నారు. షాపులు నిర్వహిస్తున్న యజమానులు ఆర్టీసీతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నారా సబ్ లీజ్‌కు తీసుకున్నారన్న విషయం తమ కార్యాలయంలో ఉన్న రెంటల్ అగ్రిమెంట్‌తో సరి చూస్తామన్నారు. ఈ అగ్రిమెంటుకు భిన్నంగా ప్రస్తుత షాపులు ఉన్నాయని ధ్రువీకరణ అయితే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నివేదికను నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు అందిస్తామని వివరించారు.

వైసిపి గెలుపే లక్ష్యం

ప్రజాశకి-యస్.రాయవరం: పాయకరావుపేట నియోజకవర్గ నూతన సమన్వయకర్తగా నియమితులైన కంబాల జోగులను కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ, పార్టీ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులైన కంబాల జోగులకు పార్టీ శ్రేణులు సహకరించాలని కోరారు. పాయకరావుపేటలో వైపిపి జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ, అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకానికి, నియోజకవర్గ ఇంచార్జిగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, పార్టీ సీనియర్ నాయకులు చిక్కాల రామారావు, బొల్లం బాబ్జి, మాతా గురునాధరావు, శ్రీపతిరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు


బైరా దిలీప్‌ను సత్కరిస్తున్న నాయకులు

బైరా దిలీప్ పర్యటన

వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం కంపెనీ లిమిటెడ్ ప్రారంభోత్సవానికి హాజరు

ప్రజాశక్తి-మాడుగుల: మండలంలోని బైరా ఫౌండేషన్ అధ్యక్షులు బైరా దిలీప్ పర్యటించారు. బుధవారం మండలంలోని జాలంపల్లి పంచాయతీ ఎల్.కొత్తపల్లి గ్రామంలో స్థానిక మావుళ్ళమ్మ గుడి వద్ద గోసమాంబ వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం కంపెనీ లిమిటెడ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా బైరా దిలీప్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ బుర్రు ముత్యాల నాయుడు, ఆర్క్ సేవా సంస్థ ప్రసాద్, మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, తెలుగుదేశం యువ నాయకుడువడ్డీ రాజ్ కుమార్, మాడుగుల గ్రామ టిడిపి అధ్యక్షులు రంజిత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గంలో చోటు

ప్రజాశక్తి -నక్కపల్లి: కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కార్యవర్గంలో మండలానికి చెందిన పలువురు నేతలకు చోటు దక్కింది. జిల్లా ఉపాధ్యక్షులుగా నక్కపల్లి కి చెందిన మేడేటి శంకర్ , గొడిచెర్ల కు చెందిన ఎన్ఎస్ వి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి గోవింద్, మండల శాఖ అధ్యక్షులుగా ప్రగడ చక్రరావులను నియమించారు. ఈ సందర్భంగా మేడేటి శంకర్ మాట్లాడుతూ, జిల్లా కమిటీలో నక్కపల్లి మండలానికి చోటు కల్పించడంపై ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి మరింతగా పని చేస్తామన్నారు. జిల్లా కమిటీలో చోటు కల్పించినందుకు రాష్ట్ర ,జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు .


ట్యాబ్ లను పంపిణీ చేస్తున్న ఎంపిపి

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మండలంలోని గబ్బాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు బుధవారం ఎంపిపి సుర్ల రాజేశ్వరి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందన్నారు. విద్యార్థులు ఈ ట్యాబ్‌లను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తాతమ్మ, మాజీ సర్పంచ్ పోతురాజు, సచివాలయ కన్వీనర్ వెంకినాయుడు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రావికమతం: దివ్యాంగుల సమాక్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన గంజి శ్రీనివాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో దివ్యాంగ సభ్యులతో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గెంజి శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శిగా టిఆర్జాపురం గ్రామానికి చెందిన వెయ్యపు ముసలి నాయుడు, సలహాదారిగా గుమ్మాలపాడు గ్రామానికి చెందిన అమరపల్లి నర్సింగరావులతో పాటు మరో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి కష్టపడి పని చేస్తానన్నారు. ప్రభుత్వ నుంచి పథకాలు అందే విధంగా చూస్తానన్నారు. అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన దివ్యాంగులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

డిప్యూటీ కలెక్టర్ అసహనం

ప్రజాశక్తి-కోటవురట్ల: తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం డిప్యూటీ కలెక్టర్ కే.కార్తికేయన్ సందర్శించారు. అసంపూర్తిగా ఉన్న కేబుల్ వైర్లు, పెచ్చులు ఊడుతున్న భవనంపై ఆరా తీశారు. కార్యాలయం ఫ్లోరింగ్ అస్తవ్యస్తంగా ఉండటం, తాగునీరు వృధాగా పోతుండటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ సోమశేఖర్, ఆర్ఐ ఉర్ధవరావు, జూనియర్ అసిస్టెంట్ సత్తిబాబు ఉన్నారు.


కార్యాలయాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్


పరామర్శిస్తున్న నాయకులు

టిడిపి నేత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఏటిగైరంపేట పంచాయతీ ఉప సర్పంచ్ నల్లబెల్లి నూకరాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ మేరకు బుధవారం గొలుగొండ మండలం టీడీపీ నాయకులు ఆ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు,, మండల నాయకులు కొల్లు రాంబాబు, సుర్ల బాబ్జి, కొల్లు సత్తిబాబు, ఆదపురెడ్డి గోపాలకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్రి నాయుడు, పప్పుశెట్టిపాలెం మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరాటం ఉధృతం

-విశాఖలో 1000 మంది అరెస్టు- అనకాపల్లిలో నెహ్రూ చౌక్ దిగ్బంధనం



విశాఖలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మాట్లాడుతున్న గంగారావు

ప్రజాశక్తి- యంత్రాంగం

సమస్యలను పరిష్కరించాలని 23 రోజులుగా సమ్మెను చేపడుతున్న అంగన్‌వాడీలు బుధవారం పోరాటం ఉధృతం చేశారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టరేట్‌ల వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. ముందుగా భారీ ర్యాలీ చేపట్టారు.

విశాఖ కలెక్టరేట్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు బుధవారం చేపట్టిన కలెక్టరేట్ బైటాయింపు కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ముందుగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అక్కడి నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రారంభంలోనే పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు రోప్ పార్టీతో అడ్డంకులు కలిగించారు. అయినప్పటికీ అంగన్‌వాడీ కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా పోలీసులను నెట్టుకుంటూ కలెక్టరేట్‌కు వెళ్లేందుకు పరుగులు తీశారు. పోలీసులు కూడా వారితో పరుగులు తీసి జైలు రోడ్డు జంక్షన్ వద్ద అడ్డుకున్నారు. దీంతో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అర్‌కెఎస్‌వి.కుమార్ నాయకత్వంలో అంగన్‌వాడీలు అక్కడే రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. పోలీసు చర్యను ఖండిస్తూ నినాదాలు చేశారు. అక్కడ సిద్ధంగా ఉంచిన వాహనాలలో అంగన్‌వాడీలను అరెస్టు చేసి పోలీస్ బ్యారెక్స్‌లోని కల్యాణ మండపానికి తరలించారు. కొందరు అంగన్‌వాడీ కార్యకర్తలు పోలీసు వలయాలను ఛేదించుకొని జిల్లా కోర్ట్, జగదాంబ జంక్షన్, కెజిహెచ్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. వారి వెంట కూడా పోలీసులు పరుగులు తీశారు. కలెక్టరేట్ వద్ద ముందుగానే మోహరించిన పోలీసులు అక్కడికి చేరిన అంగన్‌వాడీలను అరెస్టు చేశారు. మొత్తం విశాఖలో వెయ్యి మందికిపైగా అంగన్‌వాడీలను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు వై.తులసి, గౌరవాధ్యక్షులు పి.మణి, నాయకులు వెంకటలక్ష్మి, ఆర్. శోభారాణి, కె.పద్మావతి, బి. భవాని, ఎం.వెంకటలక్ష్మి, ఆర్.నాగేశ్వరి, సాయి సరస్వతి, రామలక్ష్మి, బి.ఈశ్వరమ్మ, ఆర్.ఈశ్వరమ్మ, ఎఐటియుసి యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.శ్యామలాదేవి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి పి.లక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, భీమునిపట్నం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, అక్కయ్యపాలెం జోన్ కార్యదర్శి జి.అప్పలరాజు తదితరులు ఉన్నారు. వీరందరిని సొంత పూచీ కత్తుపై విడిచిపెట్టారు.

ప్రభుత్వం దిగివచ్చేవరకు ఉద్యమం

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేవరకూ ఉద్యమం కొనసాగుతుందని, ఎలాంటి బెదిరింపులకు భయపడేది లేదని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి స్పష్టంచేశారు. సమ్మెలో భాగంగా బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరిగిన సభలో ఆమె మాట్లాడారు. సమస్యలను పరిష్కరించకుంటే ఎన్ని రోజులైనా పోరాటం చేస్తామన్నారు. జివిఎంసి సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, యూనియన్, గౌరవ సలహాదారులు బృందావతి, గౌరవాధ్యక్షులు పి.మణి, అధ్యక్షులు వై.తులసి మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ 23 రోజులుగా వారిని రోడ్డు మీద పెట్టిందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,గ్రాడ్యూటీ సౌకర్యం కల్పించాలని, అనవసరమైన యాప్‌లను రద్దు చేయాలని పోరాడుతుంటే, ఉద్యోగాలను తొలగిస్తామని నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్రశిక్షాభియాన్ ఉద్యోగులు సమ్మెలు చేస్తుంటే వీరి సమస్యలపై మాట్లాడానికి సమయం లేకపోవడం అన్యాయమన్నారు. గతంలో అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబును చిత్తుగా ఓడించారని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అదే గతి పడుతుందని హెచ్చరించారు. సిఐటియు కార్యదర్శులు ఎం.సుబ్బారావు, ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, జి.అప్పలరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్‌ఎన్.రాజు, ఐద్వా జిల్లా నాయకులు అనంతలక్ష్మి, ప్రభావతి, ఐఎఫ్‌టియు నాయకులు కె.మల్లన్న, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, అంబేద్కర్ తదితరులు వీరికి సంఘీభావంగా మాట్లాడారు.



విశాఖలో ర్యాలీని అడ్డుకోవడంతో నిరదిస్తున్న అంగన్‌వాడీలు

అరెస్టులు దుర్మార్గం : సిపిఎం, సిఐటియు

కలెక్టరేట్ : కలెక్టరేట్‌కు వెళ్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి, అడ్డుకొని అరెస్టులు చేయటాన్ని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఖండించారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం నిర్బంధం ఆపి తక్షణమే డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్‌చేశారు. బెదిరింపులు, నోటీసులు ఇస్తే ఉద్యమం తీవ్రత పెంచుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి సమస్యలను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తూ పోలీసుల సహకారంతో అక్రమంగా అరెస్టులు చేసి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకోవడం హేయమైన చర్య అన్నారు. ఈ నిర్బంధానికి



అనకాపల్లిలో భారీ ర్యాలీ

అనకాపల్లి: 23 రోజులగా సమ్మె, వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్న అంగన్వాడీలు బుధవారం నెహ్రూ చౌక్ జంక్షన్‌లో బైఠాయించి పట్టణాన్ని దిగ్బంధనం చేశారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సిఐటియు కార్యాలయం నుంచి నెహ్రూ జంక్షన్ వరకు భారీ నిర్వహించి, అక్కడ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బైఠాయింపు చేశారు. జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సమ్మెపై అంగన్‌వాడి కార్యకర్తలు రాసిన పాటలకు బాణీ కడుతూ పాడారు. కవితలు వినిపించారు. పాటలకు నృత్యరూపకం చేశారు. ఏ మాత్రం నిరాశ లేకుండా ఆట, పాట, మాటలతో ప్రభుత్వ చర్యలను నిరసించారు. మధ్యాహ్నం ఎవరికి వారే తెచ్చుకున్న భోజనాలను రోడ్డుమీద తిన్నారు. దీంతో డీఎస్పీ సుబ్బరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అనకాపల్లి నుంచి విశాఖపట్నం, చోడవరం వెళ్లే బస్సులను వేరే దారిలో మళ్లించారు. అంగన్ వాడీల ఆందోళనకు వాహనదారులు, ప్రయాణికులు సంపూర్ణంగా సహకరించారు.



అనకాపల్లి ఆందోళనలో పాల్గొన్న లోకనాథం, కోటేశ్వరరావు

అంగన్‌వాడీల ఆందోళన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు కె.లోకనాథం, బాలేపల్లి వెంకటరమణ పాల్గొని మద్దతు ప్రకటించి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, అంగన్వాడీలపై బెదిరింపులు ఆపాలని, లేకపోతే జగన్మోహన్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాసంఘాలు, స్కీం వర్కర్ల నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జి.కుమారి, దుర్గారాణి, వివి రమణమ్మ, కాసులమ్మ, ఉమానారాయనమ్మ, కృష్ణవేణి, తనుజా, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకర్రావు, జి.కోటేశ్వరరావు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు జి.వరలక్ష్మి, రూపావతి, పి.మాణిక్యం, వరలక్ష్మి, లక్ష్మి, శివాజీ, రమణ, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, వివి శ్రీనివాసరావు, జి.దేముడునాయుడు, కె.సోమునాయుడు, డి.శ్రీనివాసరావు, బ్రహ్మాజీ, కర్రి అప్పారావు, ఎం.అప్పలరాజు, డి.వెంకన్న, వైఎన్.భద్రం, ఆర్.సత్య, బూసి పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతూ పాయకరావుపేట యూటీఎఫ్ మండల శాఖ రెండు వేల విరాళం ఇచ్చింది.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : లోకనాథం

23 రోజులుగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అనకాపల్లి నెహ్రు చౌక్ నాలుగు రోడ్ల జంక్షన్‌లో బైఠాయించి రోడ్లను అష్టదిగ్బంధనం చేసిన అంగన్వాడీలకు సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తరుపున ఆయన అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని కోరారు.



విశాఖలో అరెస్టు చేసి అంగన్‌వాడీలను వ్యానులో తరలిస్తున్న పోలీసులు



విశాఖలో అరెస్టు చేస్తున్న పోలీసులు

పార్టీ గెలుపునకు కృషి

ప్రజాశక్తి-చీడికాడ:స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త రాయపు రెడ్డి కృష్ణ మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి ఒక్క జన సైనికుడు కష్టపడి పార్టీ గెలుపు దిశగా శ్రమించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామంలోపార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుమ్మడి శ్రీరామ్, మండల నాయకులు జీవి మూర్తి, గర్రెడ్డి శివాజీ, గోర్రపోటు రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణ

సుమబిందుకు ఘన సత్కారం

ప్రజాశక్తి-నక్కపల్లి:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జి.సుమబిందును ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సత్కరించారు. సైన్స్ ఉపాధ్యాయురాలు పర్యవేక్షణలో పాఠశాలలో చదువుతున్న తొమ్మిదవ తరగతి విద్యార్థులు జయదుర్గ, జయవర్ధన్, నానాజీల తో అరటిదువ్వ పొడిద్వారా భూసారాన్ని పెంచడం, నీటివినియోగం తగ్గించడం అనే అంశంపై చేసిన ప్రోజెక్టు కు రూపొందించి, జాతీయ స్థాయికి ఎంపికైన విషయం తెలిసిందే. ప్రాజెక్టు రూపకల్పనలో ముఖ్య భూమిక పోషించిన సైన్స్ ఉపాధ్యాయురాలు సుమబిందును, విశేషంగా కృషి చేసిన విద్యార్థులను హెచ్‌ఎం రాణి లలిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కన్నబాబు, ఉపాధ్యాయులు టి.వి.రమణ, సత్యవతి, సుందరరావు, చౌదరి, కళ్యాణి పాల్గొన్నారు



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వైభవంగా వెంకన్న తిరువీధి సేవ

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. బుధవారం రాజాధిరాజ వాహనంపై వెంకన్న ఉత్సవమూర్తులను తిరువీధి సేవ అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.